క్లుప్తంగా

ఎర్రితాత ఆరాధనోత్సవాలు


మూలవిరాట్‌కు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

బొమ్మనహాళ్: మండల కేంద్రంలోని శాంతిధామంలో సోమవారం స ఎర్రితాతస్వామి ఆరాధనోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ప్రాంత ప్రజలతో పాటు కర్ణాటక రాష్ట్రంలోని పలు ప్రాంతాల వారి ఆరాధ్యదైవం ఎర్రితాత స్వామి ఆరాధనోత్సవాలలో భాగంగా సోమవారం కలశ పూజ, గణపతి, నాందీ పూజలతో వేదపండితులు ప్రారంభించారు. ఆలయంలో మంగళవారం ఆలయంలో ఎర్రితాత సమాధికి మహాక్షీరాభిషేకం, బిల్వార్చన, పల్లకీసేవ, పాదుకాభిషేకం, శేషతల్ప అలంకరణలు, రాత్రికి స్వామి ప్రభ ఊరేగింపు, బుధవారం చత్రప్రభ అలంకరణ, ఉట్లపరుష, కోలాట కార్యక్రమాలు కొనసాగనున్నాయి.

భూ సమస్యల పరిష్కారానికి కృషి

గుమ్మఘట్ట: భూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తహసీల్దార్ ఎస్.బ్రహ్మయ్య తెలిపారు. తహసీల్దార్‌గా సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. విడపనకల్లు నుంచి ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. సర్పంచులు రమేష్, కోట్ల ఉమేష్, రాజేష్, జెడ్పీ మాజీ సభ్యుడు వన్నప్ప, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, నాయకులు సిద్ధప్ప, రవి, ఎర్రిస్వామి తదితరులు తహసీల్దార్‌ను కలిసి సన్మానించారు. కాగా ఇక్కడ తహసీల్దార్‌గా ఉన్న వేణుగోపాల్ కలెక్టరేట్‌లో రిపోర్ట్ చేసుకున్నారు.

తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ


ఈరమ్మ

విడపనకల్లు: తహసీల్దారుగా ఈరమ్మ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విడపనకల్లు తహసీల్దారుగా పనిచేస్తున్న బ్రహ్మయ్య గుమ్మఘట్టకు బదిలీపై వెళ్లడంతో పెద్దవడుగూరు నుంచి ఈరమ్మ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఆర్ఐ గోవిందురెడ్డి, రెవెన్యూ సిబ్బంది ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎంపీపీ కరణం పుష్పావతి, గడేకల్లు సర్పంచు సుశీల,ఎంపీటీసీ ఓబుళేసు, మాజీ సర్పంచు భీంరెడ్డి తదితరులు తహసీల్దార్‌ను సత్కరించారు.

తహసీల్దార్‌గా హుస్సేన్ పీరా

బెళుగుప్ప: తహసీల్దార్‌గా హుస్సేన్ పీరా సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇది వరకు తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన ఈశ్వరయ్యశెట్టి అనంతపురం కలెక్టరేట్‌కు బదిలీ కావడంతో డీటీగా ఇక్కడే విధులు నిర్వహిస్తున్న హుస్సేన్ పీరాకు తహసీల్దార్ బాధ్యతలు అప్పగించారు. నూతన తహసీల్దార్‌ను ఎంపీపీ పెద్దన్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, బెళుగుప్ప సహకార సంఘ అధ్యక్షుడు శివలింగప్ప, మండల అగ్రి బోర్డు చైర్మెన్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గాలి ఆంజనేయులు, హనుమంతురాయుడు, తిప్పేస్వామి తదితరులు సన్మానించారు.

భక్తిశ్రద్ధలతో షాబాజ్ దీవాన్ వలీ గంధం


అలంకరణలో షాబాజ్ దీవాన్ వలీ సమాధి

బొమ్మనహాళ్: మండలంలోని కల్‌హోళ గ్రామంలో సయ్యద్ హజరత్ షా షాబాజ్ దీవాన్ వలీ ఉరుసు ఘనంగా ప్రారంభించారు. సోమవారం తెల్లవారుజామున దర్గా నిర్వాహకుల నివాసం నుంచి గంధం ఊరేగింపుగా వలీ దర్గాకు చేర్చారు. ఈ సందర్భంగా ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల నుంచి తరలి వచ్చిన వందలాది మంది భక్తులు స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. మంగళవారం సాయంత్రం 7 గంటలకు దీపారాధన కార్యక్రమం నిర్వహించనున్నారు.

జనావాసాల్లోకి ఎలుగుబంటి


అరటితోటలో ఉన్న ఎలుగుబంటి

కూడేరు: అడవుల్లో ఉండాల్సిన ఎలుగుబంటి సోమవారం సాయంత్రం మండలంలోని రామచంద్రాపురంలోని రైతు నారాయణ అరటి తోటలో సంచరించింది. గమనించిన రైతు శబ్దం చేయడంతో బ్రాహ్మణపల్లి, స్కంద ప్రాంతాల్లోని జనవాసాల్లోకి వెళ్లింది. ఎలుగుబంటిని చూసిన ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఎస్ఐ సత్యనారాయణకు సమాచారమిచ్చారు.ఆయన సిబ్బందితో కలిసి ఎలుగుబంటి ఉన్న ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. ఎలుగుబంటికి హాని చేయవద్దని ప్రజలకు హెచ్చరించారు. అటవీ శాఖ అధికారులకు ఎస్ఐ సమాచారమిచ్చారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- 'గడప గడపకూ మన ప్రభుత్వం'లో విప్ కాపు రామచంద్రారెడ్డి

కణేకల్లు: అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలందించడమే ప్రభుత్వ ధ్యేయమని విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే మరో మారు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని సీఎం చేసుకోవాలన్నారు. మండలంలోని సొల్లాపురం గ్రామంలో సోమవారం 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు భాస్కర్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, సోమలింగారెడ్డితో కలసి విప్ ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్ల కాలంలో ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ పథకాలు ఇలాగే కొనసాగి, పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే జగనన్నకు తోడుగా ఉండాలన్నారు. పేదలకు సంక్షేమ పథకాలందిస్తుండంతో చంద్రబాబుతోపాటు టీడీపీ నాయకులకు కడుపులో మంటపడుతోందన్నారు. పేదలకు మంచి చేస్తే వారు ఓర్వలేకపోతున్నారని ఆయన మండిపడ్డారు. అధికారంలో ఉన్న ఐదేళ్లూ పేదల సంక్షేమాన్ని విస్మరించి ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడని నీరు–చెట్టు పథకం పెట్టి కోట్లు కొల్లగొట్టారని కాపు మండిపడ్డారు. రాబోవు ఎన్నికల్లో టీడీపీ భూస్థాపితం కావడం ఖాయమన్నారు. పప్పునాయుడు పాదయాత్రలు చేసినా తప్పునాయుడు ఎన్ని మేనిఫెస్టోలు విడుదల చేసినా ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరన్నారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు ఎన్ని హామీలిచ్చారు.. ఎలా మోసం చేశారనేది రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వని హామీలను కూడా నెరవేర్చారన్నారు. కార్యక్రమంలో జెడ్పీ సభ్యురాలు డి.పద్మావతి, ఎంపీటీసీ కేశవరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, కణేకల్లు మండల, పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్లు ఆలూరు చిక్కణ్ణ, టి.కేశవరెడ్డి, తుంబిగనూరు సర్పంచు ఫణీంద్రగౌడ్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ యంద్రకాయల వన్నూరప్ప, నాయకులు కెనిగుంట రామిరెడ్డి, అంబాపురం భాస్కర్‌రెడ్డి, శ్రీధర్, పులచెర్ల రవి, రవిబాబు, తహసీల్దార్ రజాక్, విద్యుత్‌శాఖ ఏఈఈ శంకర్‌నాయక్, ఈఓఆర్‌డీ గూడెన్న, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మహిళకు సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

'కాలవ'కు పిచ్చి ముదిరింది..!

రాయదుర్గం: టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులుకు పిచ్చి ముదిరిపోయిందని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఆరోపించారు. ఆంధ్ర–కర్ణాటక రాష్ట్రాలను అనుసంధానం చేస్తూ రూ.549 కోట్ల వ్యయంతో ఏర్పాటవుతున్న నేషనల్‌హైవే (ఎన్‌హెచ్–544 డీడీ)పై సోమవారం కాలవ విడుదల చేసిన సెల్ఫీ చూస్తే ఏ స్థాయిలో మైండు దొబ్బిందో ప్రజలే అర్థం చేసుకోవాలన్నారు. కాలవ తీరును విప్ కాపు వీడియో ద్వారా విలేకరులకు వివరించారు. విప్ ఏమన్నారంటే.. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుకు వయసు మీదపడేకొద్దీ పిచ్చి కూడా ముదిరిందన్నారు. ఆ భ్రమలోనే అన్నీ నేనే కనిపెట్టానంటూ ప్రజల్లో నవ్వులపాలయ్యారన్నారు. ఆ విషయాల్లో బాబు కంటే ఓ ఆకు తానే ఎక్కువన్నట్టు మురికి కాలువ బోగస్ సె(ల్ఫ్)ల్ఫీ డబ్బాలు కొడుతున్నాడని విమర్శించారు. ఎన్‌హెచ్–544 రహదారి నిర్మాణం అనంతపురం నుంచి మొదలై రాప్తాడు, ఉరవకొండ, కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గం దాటి కర్ణాటక రాష్ట్రంలోని మెలకాల్మూరు నియోజకవర్గం వరకూ సాగుతోంది. ఈ ఆరు నియోజకవర్గాలకు గతంలో ఏకైక ఎమ్మెల్యే కాలవ మాత్రమే ఉండే వారేమోనన్నారు. ఈ హైవే మొత్తం తానే తీసుకొచ్చినట్టు ప్రకటించాడన్నారు. అప్పట్లో టీడీపీ ఎమ్మెల్యేలుగా ఉన్న ప్రభాకర్‌చౌదరి, పరిటాల సునీత, ఉన్నం హనుమంతరాయుడు, టీడీపీ ఇన్‌చార్జ్ పయ్యావుల కేశవ్‌కు ఏం సంబంధం లేనట్టు మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. ఆఖరుకు కర్ణాటక రాష్ట్రంలో గత బీజేపీ ప్రభుత్వ హయాంలో మంత్రిగా ఉండే శ్రీరాములుకు కూడా ఏమి సంబంధం లేనట్టు మాట్లాడడం విడ్డూరంగా ఉందని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డాడు. కాలవది దిగజారుడు రాజకీయాలని మండిపడ్డాడు. కాలవ హయాంలో జరిగిన అభివృద్ధి మొత్తం పేపర్‌మీద తప్పా, బూతద్దం వెసి వెతికినా కనిపించే పరిస్థితి లేదన్నారు. కాంట్రాక్టర్లతో ముందే పర్సెంటేజీలు దండుకుని వారిని రోడ్డు పాలుచేసిన నీచ బతుకు నీది కాదా..? అని నిలదీశారు. నీ దోపిడి పాలన గురించి ప్రజలు అంత తొందరగా మరచిపోరనే విషయం గుర్తించుకోవాలన్నారు. కాలవా..? నీవెన్ని కపటనాటకాలు ఆడినా రాయదుర్గం ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో నిన్ను నమ్మబోరన్నారు. వలస వచ్చి పక్షివి నీవు 2024 ఎన్నికలే నీకు ఆఖరివి కానున్నాయన్నారు. ఎన్ని కుట్రలు, కుయుక్తులు పన్నినా జనమంతా జగన్ వెంటే ఉంటారనే విషయం నీవు, నీ బాబు గుర్తించుకోవాలని హితవుపలికారు.

విద్యుత్ అధికారుల తీరు నిరసిస్తూ ఆందోళన

విడపనకల్లు: విద్యుత్ అధికారుల తీరును నిరసిస్తూ రైతులు సోమవారం ఆందోళన చేశారు. మండలంలోని మాళాపురం విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట కడదరబెంచి సర్పంచు ధనలక్ష్మి ఆధ్వర్యంలో రైతులుధర్నా చేశారు. విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని పలు మార్లు విన్నవించినా పట్టించుకోపోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం నిత్యం రాకపోకల కొనసాగించే ఎల్లమ్మ దేవి దేవాలయ ఎదుట ఉన్న రహదారిలో విద్యుత్ వైరు తెగిపోయిందని, ప్రాణా పాయం జరిగే ప్రమాదం ఉందని చెప్పినా లైన్‌మెన్ మహబూబ్‌బాషా, జేఎల్ఎం తిప్పేస్వామికి పట్టించుకోక పోవడంతో రైతు హరిజన లాలెప్పకు చెందిన రూ.లక్ష విలువ చేసే ఎద్దు విద్యుత్‌షాక్‌తో మృతి చెందిందని వాపోయారు. అలాగే గ్రామంలో చాలాచోట్ల విద్యుత్ సమస్యలు ఉన్నాయనారు. అక్రమంగా విద్యుత్ కనెక్షన్లు ఇచ్చి, ట్రాన్స్‌ఫార్మర్లు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్న లైన్‌మెన్, జేఎల్ఎంపై చర్యలు తీసుకోవాలని డీఈకి ఫోన్‌లో తమ ఆవేదనను వినిపించారు. అనంతరం ఏఈ సత్యం రైతులు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కురుబ దేవరాజు, వ్యవసాయ మర్కెట్ డైరెక్టర్ కురుబ రమేష్,రైతులు,పాల్గొన్నారు.


జెఎల్ఎం, లైన్‌మెన్‌పై చర్యలు తీసుకోవాలని ఏఈఓకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

వైఎస్సార్‌సీపీలో నూతనోత్సాహం

- విజయోత్సవ సభ భారీ సక్సెస్‌తో ప్రతిపక్షాలకు గుబులు
- కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ గెలుపు ఖాయమంటున్న విశ్లేషకులు


కళ్యాణదుర్గంలో విజయోత్సవ సభకు హాజరైన భారీ జనసందోహం (ఫైల్)

కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో నూతనోత్సాహం మొదలైంది. ఎన్నికలు ఏ సమయంలో వచ్చినా ఈ సారి కూడా కళ్యాణదుర్గంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేసేందుకు ఇప్పటినుండే సన్నదం అవుతున్నారు. నియోజకవర్గంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం భారీ సక్సెస్ కావడంతో మరింత ఉత్సాహంగా పార్టీ శ్రేణులు ఉరకలు వేస్తున్నారు.

సభ సక్సెస్‌తో ప్రతిపక్షాల్లో గుబులు

విజయోత్సవ సభ భారీ సక్సెస్‌తో టీడీపీ నేతలకు గుబులు పట్టుకుంది. సభకు వచ్చిన పార్టీ శ్రేణులు, లబ్ధిదారుల భారీ జన సందోహాన్ని చూసి వచ్చే ఎన్నికల్లో తమ పార్టీని ప్రజలు ఆదరిస్తారా...లేదా అన్న మీంమాసలో ఆ పార్టీ నేతలు పడ్డారు. ముందస్తు ఎన్నికలు వచ్చినా....ఆలస్యంగా వచ్చినా వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేయడం ఖాయమని మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ ప్రసంగించిన నేపథ్యంలో సభకు హాజరైన జనం మరోసారి వైఎస్సార్‌సీపీ వైపు మొగ్గ చూపుతున్నారన్న భావన అందరిలో ఏర్పడింది.

ఉనికి కోసం టీడీపీ పాకులాట

కళ్యాణదుర్గంలో టీడీపీ కంచుకోటను బద్దలుకొట్టి వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు కేవీ ఉషశ్రీచరణ్. 2019 ఎన్నికల్లో కూడా వైఎస్సార్‌సీపీ విజయం ఖాయమని తెలుస్తోంది. దీంతో కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వర నాయుడు ఓ వైపు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి మరో వైపు పోటాపోటీగా టీడీపీ ఉనికిని కాపాడుకునేందుకు పాకులాడుతున్నారు. ఇటీవల చంద్రబాబు విడుదల చేసిన మేనిఫెస్టోను చేతబట్టుకుని ఊరారా తిరిగేందుకు సిద్ధమవుతున్నారు. 2014లో అమలు కానీ 600 హామీలు 100 పేజీల మేనిఫెస్టోను విడుదల చేసిన చంద్రబాబు ఎన్నికల్లో గెలుపొందాక మేనిఫెస్టోను సైతం మాయం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో మరోసారి ఎన్నికల కంటే ముందే మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నేతలకు ఆదేశించారు చంద్రబాబు. అయితే ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని...ప్రతి ఇంట్లో నవరత్న పథకాలతో సంక్షేమ పథకాలు అందుతున్నాయని టీడీపీ నేతలే బాహాటంగా చెబుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలుతో మరోసారి ప్రజలు వైఎస్సార్‌సీపీ వైపే మొగ్గ చూపుతున్నారని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

'దారికి అడ్డు వేసి.. వైఎస్సార్‌సీపీపై నిందలా'

కూడేరు: 50 ఏళ్లుగా పొలంలోకి వెళుతున్న దారిని లేకుండా చేసేందుకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మె, స్తంభం ఏర్పాటు చేసి వైఎస్సార్ సీపీ కార్యకర్త దౌర్జన్యం చేశాడని వైఎస్సార్ సీపీపై నిందలు వేస్తారా అని మండలంలోని జల్లిపల్లికి చెందిన రైతు మంగళ వెంకటేష్, వైఎస్సార్ సీపీ నేతలు సోమవారం ధ్వజమెత్తారు. ఉదిరిపికొండకు చెందిన పాల లక్ష్మీదేవి అనే రైతు కుటుంబం మంగళ వెంకటేష్ పొలంలోకి వెళ్లకుండా అడ్డంగా నిర్మిస్తున్న దిమ్మెను జల్లిపల్లి ఉప సర్పంచ్ సిద్ధారెడ్డి, వైఎస్సార్ సీపీ నేతలు దేవేంద్ర, జల్లిపల్లి దేవేంద్ర, బైరెడ్డి రామచంద్రారెడ్డి, సిద్ధారెడ్డి, దళిత సంఘ నేతలు బాను ప్రకాష్, వన్నూరుస్వామి పరిశీలించారు. వారు మాట్లాడుతూ లక్ష్మీదేవి 15 ఏళ్ల క్రిత మంగళ వెంకటేష్ పొలం ముందు భూమిని కొనుగోలు చేసిందన్నారు. 50 ఏళ్లుగా వెళుతున్న దారిని లక్ష్మీదేవి లేకుండా చేయాలనుకోవడం పద్ధతి కాదన్నారు. రైతులిద్దరూ కలసి సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని, రాజకీయ పార్టీలకు ఆపాదించడం సరికాదన్నారు.

ఈతకు వెళ్లి వ్యక్తి గల్లంతు

శెట్టూరు: సరదాగా ఈత కోసమని వెళ్లిన వ్యక్తి గల్లంతైనా సంఘటన మండలంలోని కనుకూరు గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన హరిజన వట్టప్ప(35) సోమవారం ముచ్చర్లపల్లి సమీపంలోని బావికి ఈతకు వెళ్లాడు. బావిలో దూకిన వట్టప్ప తిరిగి ఎంతసేపటికి బయటికి రాక పోవడంతో.. అక్కడ ఉన్న యువకులు బావిలో దూకి వట్టప్ప కోసం గాలించారు. ఆచూకీ దొరకక పోవడంతో వెంటనే బంధువులు, పోలీసులకు సమాచారచ్చారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ యువరాజ్ అక్కడకి చేరుకుని ఫైర్ స్టేషన్ సిబ్బంది, ఈతగాళ్లతో కలిసి బావిలో గాలింపు చర్యలు చేపట్టారు. సుమారు 30 అడుగుల లోతువరకు బావిలో నీరు ఉండటంతో మోటర్ల సాయంతో నీటిని బయటికి తోడుతున్నారు. . చీకటి పడే వరకు శ్రమించినా అతడి ఆచూకీ లభించలేదని ఎస్ఐ తెలిపారు.


బావిలో గాలింపు చర్యలు చేపట్టిన ఎస్ఐ యువరాజ్, ఫైర్ సిబ్బంది.

24 గంటల్లోనే విద్యుత్ స్తంభాల మార్పు

కణేకల్లు: మండలంలోని సొల్లాపురం గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయంతోపాటు ఇళ్లకు ఆనుకుని ఉన్న విద్యుత్ తీగలను ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని 24 గంటల్లోనే షిఫ్ట్ చేయించేలా చర్యలు తీసుకున్నారు. వివరాలు.. గ్రామంలో ఆదివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో విద్యుత్ తీగలు ఆంజనేయస్వామి ఆలయంతోపాటు ఇళ్లకు అడ్డుగా ఉన్నాయని, ఇబ్బంది పడుతున్నామని లైన్ షిఫ్ట్ చేయాలని స్థానికులు విన్నవించారు. వెంటనే స్పందించిన ఆయన సమస్య పరిష్కరించాలని ఏఈఈ శంకర్‌నాయక్‌కు ఆదేశించారు. దీంతో అధికారులు యుద్ధప్రతిపాదికన రెండు స్తంభాలను దేవాలయం ఎదురుగా రోడ్డుకు అటువైపు ఏర్పాటు చేశారు. ట్రాన్స్‌ఫార్మర్‌ను కొకుంట్లకెళ్లే దారి వద్ద ఏర్పాటు చేసి విద్యుత్‌వైర్లు లాగారు. సమస్య చెప్పిన వెంటనే స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకోవడంతో వైఎస్సార్‌సీపీ నాయకులు భాస్కర్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, సోమలింగారెడ్డి, జగన్‌హన్‌రెడ్డితోపాటు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.


కొకుంట్లకెళ్లే దారి వద్దకు మార్చిన ట్రాన్స్‌ఫార్మర్

12న విత్తన మహోత్సవం

కళ్యాణదుర్గం: ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని గుంటూరులోని ఆ విశ్వవిద్యాలయంలో ఈ నెల 12న విత్తన మహోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈ మేరకు కళ్యాణదుర్గం కేవీకే కో ఆర్డినేటర్ డాక్టర్ సి.రాధాకుమారి సోమవారం తెలిపారు. మహోత్సవంలో భాగంగా మేలు రకం విత్తన వంగడాల ప్రదర్శన, విక్రయాలు ఉంటాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు.

రంగనాథస్వామి ఆలయంలో చోరీ

బ్రహ్మసముద్రం: మండలంలోని వేపులపర్తి లక్ష్మీ రంగనాథ స్వామి ఆలయంలో ఆదివారం అర్ధరాత్రి దుండగులు చోరీకి పాల్పడ్డారు. సోమవారం ఉదయం పూజ చేయడానికి వెళ్లిన పూజారి ఆలయ తలుపులు తెరచి ఉండటంతో గ్రామస్తులకు సమాచారం అందించారు. ఆలయంలోని హుండీ పగులగొట్టి నగదును ఎత్తుకెళ్లారు. హుండీని ఆలయం సమీపంలోనే వదిలి వెళ్లినట్లు స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ పరుశురాముడు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు దర్యాప్తు చేపట్టారు. దాదాపు రూ.40 వేలు చోరీ చేసినట్లు గ్రామస్తులు తెలిపారు.

బాల్య వివాహాలతో జీవితాలు నాశనం

బొమ్మనహాళ్: బాల్య వివాహాలతో చిన్నారుల జీవితాలు నాశనమవుతాయని తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ షకీలాభేగం అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఐసీడీఎస్ అధికారులు బాల్య వివాహాలపై మండల స్థాయి అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలతో అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు బాలికలకు 18 ఏళ్లు, బాలురకు 21 ఏళ్లు నిండిన తర్వాతనే వివాహం చేయాలన్నారు. బాల్య వివాహాలు ప్రోత్సహించడం నేరమన్నారు. బాల్య వివాహాలతో పుట్టిన పిల్లలో సరైన ఎదుగుదల లేక ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. కార్యక్రమంలో ఏపీఓ సురేఖ, సూపర్‌వైజర్ శాంతకుమారి, ఈఓపీఆర్‌డీ విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తకు సన్మానం

కంబదూరు: మండల కేంద్రంలోని గుండ్లపల్లి కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో పనిచేస్తున్న కార్యకర్త శిరోమణి సోమవారం పదవీ విరమణ పొందారు. స్థానిక ఐసీడీఎస్ సిబ్బంది, వైఎస్సార్ సీపీ నాయకులు ఆమెను ఘనంగా సన్మానించారు.

వ్యక్తిపై కేసు నమోదు

గుమ్మఘట్ట: మండలంలోని దేవరెడ్డిపల్లికి చెందిన శశి అనే వ్యక్తిపై కేసు నమోదైనట్లు ఎస్ఐ సునీత తెలిపారు. గ్రామానికి చెందిన ప్రకాశ్‌తో శశి గొడవపడ్డారు. ప్రకాశ్‌ను కర్రతో కొట్టి గాయపరిచాడు. విడిపించడానికి వెళ్లిన మహిళ మంజులను అసభ్యపదజాలంతో దూషించాడు. మంజుల, ప్రకాశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

ఏఓ బాధ్యతల స్వీకరణ


ఏఓ శుభకర్

ఉరవకొండ: మండల వ్యవసాయ శాఖ అధికారిగా శుభకర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రాప్తాడు వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న ఈయన్ను ఉరవకొండకు బదిలీ చేశారు. ఉరవకొండ ఏఓగా పనిచేస్తున్న శశికళను అనంతపురం వ్యవసాయ శాఖ అధికారిగా బదిలీ చేశారు. ఈసందర్భంగా నూతన ఏఓ మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహిస్తానన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానన్నారు.

సమష్టి కృషితో పర్యావరణ పరిరక్షణ

ఉరవకొండ: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని గుంతకల్లు డీఎస్పీ నర్సింగప్ప పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. జైకిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నాగమల్లి ఓబుశేసు, లయన్స్ క్లబ్ సహకారంతో మొక్కలు నాటారు. కార్యక్రమంలో తహసీల్దార్ సయ్యద్ షాబుద్దీన్, అర్బన్ సీఐ హరినాథ్, ఎస్ఐ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకానికి కృషిచేయాలి

రాయదుర్గం టౌన్: మొక్కల పెంపకానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని పాల్‌టెక్నిక్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని కళాశాల ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విద్యార్థులతో సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు సోమ్లానాయక్, ఏపీఎస్ఎస్‌డీసీ ఇన్‌చార్జ్ రాము, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్: మొక్కల పెంపకంతో కాలుష్య నియంత్రణ సాధ్యమని కేటీఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రఘురామమూర్తి , అటవీశాఖ డీఆర్ఓ లక్ష్మప్ప అన్నారు. మండలంలోని 74 ఉడేగోళం వద్ద నున్న కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ అధ్యక్షతన, అటవీ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు నారాయణ, రామకృష్ణ, అధ్యాపకులు వెంకటేష్, సిద్దప్ప, శ్రీనివాస్ యాదవ్, కోదండరాములు, నాగప్ప , ప్రశాంత్ అటవీ సిబ్బంది ఆంజనేయులు, రాజు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.


ఉరవకొండ పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటుతున్న గుంతకల్లు డీఎస్పీ నర్సింగప్ప


కళ్యాణదుర్గం:- మొక్కలు నాటుతున్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రామ్‌సింగ్

మొక్కలను సంరక్షించుకోవాలి

కళ్యాణదుర్గం: ప్రతి ఒక్కరూ మొక్కలను సంరక్షించుకోవాలని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రామ్‌సింగ్ సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఎఫ్ఎస్ఓ షాన్‌వాజ్, కళ్యాణదుర్గం, కంబదూరు అటవీ శాఖ సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల సమీపంలోని స్థానికులకు మొక్కలు అందజేశారు. అదేవిధంగా స్థానికులతో మొక్కల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణకు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళ్యాణదుర్గం, కంబదూరు అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పేదల సేవే ఆర్డీటీ లక్ష్యం

బొమ్మనహాళ్: పేదల సేవే పరమార్థంగా ఆర్డీటీ ఏర్పాటైందని ఏటీఎల్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలో స్పెయిన్ బృందం సభ్యులు పర్యటించారు. గ్రామంలో ఆర్డీటీ చేపడుతున్న పనులను వారు అడిగి తెలుసుకున్నారు. ఏటీఎల్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు విద్య, నిరుపేదలకు వైద్యం, వేల సంఖ్యలో పక్కా గృహాలను నిర్మిస్తున్నామన్నారు.అనంతరం ఎనిమిది మంది స్పెయిన్ దేశస్థులను గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో సీఓ మన్మథ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు భూమి పూజ

విడపనకల్లు: మండలంలోని గాజుల మల్లాపురం గ్రామంలో సోమవారం సర్పంచు బీబ్లారాణి అధ్వర్యంలో ఎంపీపీ కరణం పుష్పావతి నూతనంగా నిర్మాణం చేపట్టిన సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. గడప గడప కార్యక్రమంలో భాగంగా మంజూరైన రు.20 లక్షల నిధులతో గ్రామంలోని క్యాంపు కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు ఎంపీపీ తెలిపారు. నిధులు మంజూరు కావడానికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే, ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు దాసరి వెంకటేశులు, శివగౌడు, షణ్ముఖగౌడు, కావలి వెంకటే శులు, శంకర్‌గౌడు, బోయ నాగరాజు, హంపయ్య, సుధాకర్‌రెడ్డి, వన్నారెడ్డి, రాముడు, సుంకన్న, ఎర్రిస్వామి రెడ్డి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే అతిసారం నివారణ

బొమ్మనహాళ్: పరిశుభ్రతతోనే అతిసారం నివారించవచ్చని, ఐదు సంవత్సరాల్లోపు పిల్లలకు నీళ్ల విరేచనాలయినప్పుడు నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయానికి గురయ్యే ప్రమాదముందని అందువల్ల వెంటనే ఓఆర్ఎస్ ద్రావణం తాగించాలని శ్రీధరఘట్ట పీహెచ్‌సీ డాక్టర్ గీతాభార్గవి అన్నారు. సోమవారం మండలంలోని కొలగానహళ్లి, ఉద్దేహాళ్ గ్రామాల్లో ఉధృత అతిసారం నియంత్రణ పక్షోత్సవాల్లో భాగంగా ర్యాలీలు, అవగాహన సదస్సులు నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు వెంకటరమణ, నాగరత్నమ్మ, బాలాజీ, జైనాభీ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

పోస్టర్ల విడుదల

ఉరవకొండ/ఉరవకొండరూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 6 నుంచి 17 వరకూ అతిసార వ్యాధిని నివారించేందుకు పక్షోత్సవాల పోస్టర్లను సోమవారం రాకెట్ల పీహెచ్‌సీలో విడుదల చేశారు. కార్యక్రమంలో రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్‌నాయక్, సీహెచ్ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యూకేటర్ ఎస్ఎండీ షఫీ, సూపర్‌వైజర్ శేఖర్, భగవాన్, స్టాఫ్ నర్సు సరస్వతి పాల్గొన్నారు.

వలంటీర్ల పాత్ర అమోఘం

రాయదుర్గం రూరల్: ప్రభుత్వం సంక్షేమ పథకాలను లబ్ధిదారుల చెంతకు అందజేస్తున్న వలంటీర్ల పాత్ర అమోఘమని సర్పంచ్ గొల్ల చంద్రకళ అన్నారు. మండలంలోని బీఎన్ హళ్లి సచివాలయ పరిధిలోని వలంటీర్లను పంచాయతీ కార్యదర్శి ఆర్. శోభ ఆధ్వర్యంలో సోమవారం శాలువా కప్పి సేవా మిత్ర పురస్కారాలతో సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రాయంపల్లి రామంజినేయులు, సచివాలయ సిబ్బంది , గ్రామస్తులు పాల్గొన్నారు.